




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక



పబ్లిష్ : తెలంగాణ | గురువారం 12 -06-2025 | సంపుటి : 01 సంచిక :183 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

## ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

## కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష ):** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్

మిగతాది 2 లో...

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

### తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శినికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష ):** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన

మిగతాది 2 లో...

# కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

- దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం
- కాళేశ్వరం గొప్పలు చెప్పన కెసిఆర్ అందుకు బాధ్యులు
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష ):** కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద



మిగతాది 2 లో...

# కాళేశ్వరంపై ఎందుకీ దోబూచులాట

- ఓపెన్ కోర్టును ఎందుకు వద్దన్నారో చెప్పాలి
- చైనాలో అయితే వెంటనే ఉరితీసేవారు
- 30వేల కోట్ల ప్రాజెక్టుకు లక్ష ఖర్చుచేస్తారా
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్11(ఆకాంక్ష ):** మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇప్పటి వరకు విచారణకు వచ్చిన అందరూ కమిషన్ ముందు ఓపెన్ కోర్టులో సమాధానాలు చెప్పారని... కేసీఆర్ కమిషన్ ముందు ఎందుకు వన్ టు- వన్ అడిగారో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ప్రభుత్వానికి కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం

మిగతాది 2 లో...

# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

మిగతాది 2 లో...

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష ):** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

# ఏడాదిగా వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం

- ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- కూటమిలో జనసేనది కీలక భూమిక: నాదెండ్ల

**అమరావతి,జూన్11(ఆకాంక్ష ):** కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌ది చాలా కీలక పాత్ర.. పాలసీ మేకింగ్, వాగ్దానాల అమలు విషయంలో పవన్ కల్యాణ్ అన్నిటినీ సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. కూటమిలో జనసేనకు ఎక్కువ బాధ్యత ఉంది.. ప్రజలకోసం కూటమికి జనసేన ఎప్పుడూ సహకరిస్తుందని జనసేన పీఏసీ చైర్మన్, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. కూటమి ఏడాది పాలన పై మాట్లాడిన ఆయన.. అమరావతి, పోలవరం




మిగతాది 2 లో...

# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

- దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు
- తెలియదు...జ్ఞాపకం లేదంటూ సమాధానం
- 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష ):** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు.



మిగతాది 2 లో...

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురించి అడిగి ఉంటే ఈటల చెప్పే వారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ-చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

## ముగ్గరు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు-తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.


## ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు- విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు- ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు- తెలుస్తోంది.

## మంగ్లీ తదితరులపై పోలీస్ కేసు

### ఒకరు గంజాయి సేవించినట్లు గుర్తింపు

### పార్టీకి పిలిస్తే వెళ్ళానని చెప్పిన నటి దివి



**హైదరాబాద్,జూన్11(ఆకాంక్ష):** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎస్‌ఓటి పోలీసులు, చేవెళ్ల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు పలవురు మద్యం సేవించినట్లు- గుర్తించారు. మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో ఆమె కుటుంబ సభ్యులు, సన్నిహితులు 22 మంది పాల్గొన్నట్లు-పోలీసులు చెబుతున్నారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు- తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు- 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో పార్టీపై దాడి చేసిన పోలీసులు పార్టీకి హాజరైన వారిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ పార్టీకి బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి వైద్య కూడా హాజరయ్యారు. దీంతో ఆమె పేరు కూడా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తాజాగా ఈ విషయంపై దివి స్పందించారు. ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి పిలిస్తే వెళ్లాను కానీ, ఆక్కడ జరిగిన దానికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె పేర్కొంది. తాను నిజంగా తప్పు చేసుంటే ఆ మేరకు సాక్ష్యాలు ఉంటే.. తన ఫోటో వేయండని స్పష్టం చేసింది. కానీ, ఎలాంటి సాక్ష్యం లేకుండా తన ఫోటో వాడి నెగెటివ్ ప్రచారం చేస్తుంటే.. తన కెరీర్‌కు ఇబ్బంది కలుగుతుందని అంది.ఎంతో కష్టపడి ఇంతదూరం వచ్చాను. ఆ అమ్మాయి నా ఫ్రెండ్ బర్త్‌డే కాబట్టి వెళ్లాను. అక్కడ జరిగిన పరిస్థితులకు నేను కారణం అన్నట్లు-గా నా ఫోటో వేస్తున్నారు. మీ ఫ్రెండ్ పుట్టినరోజులో ఏదైనా పొరపాటు- జరిగితే మీరు బాధ్యత తీసుకుంటారా? కాదు కదా.. దయచేసి నా ఫోటోలు వాడకండి. నాకు ఇబ్బంది అవుతుంది అంటూ దివి ఆడియో విడుదల చేసింది. మంగ్లీ బర్త్‌డే పార్టీకి వెళ్లానే తప్ప అక్కడ జరిగిన పరిణామాలకు, తనకు ఎటు-వంటి సంబంధం లేదని దివి స్పష్టం చేసింది.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# కాళేశ్వరంపై ఎందుకీ దోబూచులాట

చేశారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణను అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి 48 లక్షలు ఎకరాలకు నీళ్లు అందించినట్టు వారు చేబితే సమర్థించే వాళ్ళమన్నారు. కమిషన్ ముందు వన్ టూ వన్ మాత్రమే సమాధానం చెప్తానని కేసీఆర్ ఎందుకు అన్నారని.. వన్ టూ వన్ మాట్లాడాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కేటీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు చైనాలో కట్టి ఉంటే ఉన్నతమైన అవార్డు వచ్చేదని కేటీఆర్ అంటున్నారని.. చైనాలో ఇలాంటి ప్రాజెక్టు కేసీఆర్ కట్టి ఉంటే ఈరోజు ఆయన్ను ఉరి తీసేవారని వ్యాఖ్యలు చేశారు. రూ. 30 వేల కోట్లు అయ్యే ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. చైనాలో ఇలాంటి కమిటీ వేస్తే రెండు రోజుల్లో కేసీఆర్‌ను ఉరి వేసేవారన్నారు. కేసీఆర్‌కు ఏ దేశంలో అత్యున్నత అవార్డు ఇస్తారో చెప్పాలన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్లో గతంలో కంటే ఈసారి వడ్లు ఎక్కువగా కొనుగోలు చేశామన్నారు. కేసీఆర్ హయాంలో ఎప్పుడు సన్న బియ్యం తినిపించలేదన్నారు. అధికారం కోల్పోయిన బాధ బీఆర్ఎస్ నేతల్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'మీ ఇంట్లో మీ మీరు పంచాయతీలు పెట్టు-కున్నట్టు- డ్రామా' చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులు, రాష్ట్రంలో సన్న బియ్యం, భూ భారతి వంటి బ్రహ్మాండమైన పథకాలు వచ్చాయన్నారు. ప్రజలను డైవర్షన్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పరిపాలించి కట్టిన ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు. నిజాం సాగర్, కడియం ప్రాజెక్ట్, లోయర్ మానేరు, సింగూర్ డ్యాం కాంగ్రెస్ హయాంలో కట్టాం ఎక్కడ కూలిపోలేదని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయిందన్నారు. కక్షియ సాధింపుల కోసం ఈ కమిషన్‌ను తీసుకురాలేదన్నారు. కేసీఆర్‌కు అత్యున్నత పదవి కావాలని అనుకుంటే కమిషన్లకు కక్కుర్తి పడకుండా ఉండాల్సిందని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిట్టడం తప్ప కేటీఆర్ చేసింది ఏమీ లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# ఏడాదిగా వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం

వంటి కీలక అంశాలపై దృష్టి సారించి అభివృద్ధిని కొనసాగిస్తున్నాం అన్నారు. సూపర్ 6 కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు మేం సవాల్ చేస్తున్నాం.. డిబేట్‌కు రెడీ.. ప్రభుత్వం పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పారదర్శకంగా టెక్నాలజీని ఉపయోగించి సంక్షేమాన్ని ప్రజలకు చేర్చుతున్నాం. వైసీపీ పాలన విచిత్రంగా, అనుభవం లేక, స్వలాభం కోసం వ్యవస్థను దుర్వినియోగం చేశారు. సంక్షేమం పేరుతో ప్రలోభాలు పలికారు.. పరిపాలనపై ఏనాడూ దృష్టి పెట్టలేదు.. వ్యవస్థకు అపార నష్టం కలిగింది.. కేంద్రం నుంచి 100 శాతం సహకారం అందుతోంది. గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ అండగా కేంద్రం నిలబడుతుంది.. ప్రజలకు పథకాలు సరిగ్గా అందించామని గుర్తించి కేంద్రం సహకరిస్తోందన్నారు.కొన్ని ఛాలెంజెస్ పాలనలో ఉన్నాయి.. గతంలో వ్యవస్థలను దుర్వినియోగం చేసి అరాచక పాలన చేశారు.. గాడితప్పిన వ్యవస్థను సెట్ చేస్తూ.. ప్రజల కోసం అంకితభావంతో పనిచేయడానికి కొంత సమయం పడుతుందన్నారు.. ఆర్థికంగా రాష్ట్రం చాలా దెబ్బతింది. ఎప్పుడూ లేనివిధంగా అప్పులు, ఏ పని చేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది.. ఇవి అన్ని అధిగమించి సంక్షేమం చేస్తున్నాం.. ఇప్పుడు జాగ్రత్తగా, పద్ధతిగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఒకవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిని కలిపి ముందుకు వెళ్తున్నాం. టీమ్ వర్క్‌తో సవాళ్ల మధ్య కూడా స్మూత్ గవర్నెన్స్ కొనసాగుతోందని తెలిపారు. పోలవరం, అమరావతి పైన కేంద్ర మద్దతు స్పష్టంగా ఉంది.. రాష్ట్రానికి ఎటు-వంటి ఇబ్బంది లేకుండా కేంద్రం సహాయం చేస్తోందన్నారు నాదెండ్ల మనోహర్.. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్‌ది చాలా కీలక పాత్ర. పాలసీ మేకింగ్, వాగ్దానాల అమలు విషయంలో పవన్ కల్యాణ్ అన్నిటినీ సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. కూటమి పాలనలో సమన్వయానికి కొంత సమయం పడుతుంది. ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనపై పూర్తిగా దృష్టి సారించాం. కూటమిలో జనసేనకు ఎక్కువ బాధ్యత ఉంది. ప్రజలకోసం కూటమికి జనసేన ఎప్పుడూ సహకరిస్తుంది. మొదటి ఏడాది పాలనపై స్పష్టమైన దృష్టితో ముందుకెళ్లాం. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తాం. కమిటీ-లను ఏర్పాటు- చేసి యువతకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తాం. కొత్త తరానికి రాజకీయాల్లోకి జనసేన తీసుకొస్తోంది. యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి, పాలిటిక్స్‌లో పెనుమార్పులు తేవడమే లక్ష్యం అన్నారు.. ప్రజలకు మేలు చేసే విషయంలో బలమైన విశ్వాసంతో ముందుకు సాగుతాం. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి అద్భుత నాయకత్వం కూటమికి ఉందన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద



ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం:ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**2014 టీడీపీ హయాంలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి...ఈ సారి రూ.3 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తాం**

**17వ డివిజన్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**పటమట, ఆకాంక్ష :** కూటమి ప్రభుత్వ హాయంలో విజయవాడ నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. 2014వ సంవత్సరంలో టీడీపీ హయాంలో విజయవాడ నగరాన్ని రూ.1000 కోట్లతో అభివృద్ధి చేసామని, ఇప్పుడు కూటమి ప్రభుత్వ హాయంలో సుమారు రూ.3 వేల కోట్లకు పైగా నిధులతో విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ రాణిగారి తోట పరిమళ హాస్పటల్ ఏరియాలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా తెల్సుకుని వాటిని పరిష్కరించాల్సిందిగా కార్పోరేషన్ అధికారులను కోరారు. అనంతరం డివిజన్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన జిమ్ బిల్డింగ్‌ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న నేపథ్యంలో ఈ రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, నిర్మాణాలు పూర్తి అయిన వాటిని ప్రారంభోత్సవాలు నిర్వహించుకున్నామని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో చేసిన విధ్వంస పాలనలో చేసిన ఘోరాలను సరిదిద్దుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సర కాలం పాలన సాగించారన్నారు. రానున్న సంవత్సర కాలంలో నగర పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కేంద్రం నుంచి నిధులు రావడమే కాకుండా పీపీపీ విధానం ద్వారా నగరంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 2014వ సంవత్సరంలో టీడీపీ హాయంలో చేసిన అభివృద్ధి కంటే మెరుగ్గా ఈ సారి కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు. 2014వ సంవత్సర టీడీపీ ప్రభుత్వ హాయంలో సుమారు రూ.వెయ్యి కోట్లు విజయవాడ నగరాభివృద్ధికి నిధులు మంజూరు చేశారని, ఇప్పుడు సుమారు రూ.3 వేల కోట్లకు పైగానే విజయవాడ నగర అభివృద్ధికి నిధులు కేటాయించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. విజయవాడ నగరం అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేసుకుని తన దగ్గరకు వస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా విజయవాడ అభివృద్ధికి కేటాయిస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు. కూటమి ప్రభుత్వ హాయంలోనే విజయవాడ నగరం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, కొక్కిరి తిరుపతయ్య, మొకర రమణ, సాగర్, మొకర ఆదిబాబు, పత్తి రామారావు, గంద్ర రాజు, భద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై పథకం ప్రకారమే వైఎస్ఆర్సిపి కుట్ర:ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

- అమరావతి మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకే అనుచిత వ్యాఖ్యలు.
- నోటికొచ్చినట్లు మాట్లాడితే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు.
- ఏలూరు జిల్లా ముదినేపల్లిలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు/ ముదినేపల్లి, ఆకాంక్ష :** ప్రజారాజధాని అమరావతి విషయంలో వైఎస్ఆర్సిపి నేతలు మొదటి నుంచి ఒక పథకం ప్రకారమే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండిపడ్డారు. రాజధాని కోసం తమ భూములను త్యాగం చేసిన మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకే జగన్ తన చానల్లో అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఎంపీ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని విషయంలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ విషం కక్కే ప్రయత్నం చేస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు.ప్రజల విజ్ఞప్తి మేరకు ఏలూరు జిల్లా ముదినేపల్లి వి.కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీ మహేష్ కుమార్ కు పుష్పగుచ్ఛాలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీ మహేష్ కుమార్ కు అర్జీలు సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ప్రజలు చెప్పిన సమస్యలను ఎంపీ మహేష్ కుమార్ ఓపికతో ఆలకించారు. ప్రజలు అర్జీల రూపంలో సమర్పించిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే వాటి పరిష్కారానికి సంబంధించిన నివేదిక తమ కార్యాలయంలో అందజేయాలని అధికారులను ఎంపీ మహేష్ కుమార్ ఆదేశించారు.అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇకపై ప్రతి మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి వీలుందని, ఈ నేపథ్యంలో అధికారులు సహకరించాలని ఎంపీ కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే ప్రజల కోసమే పనిచేసేందుకు ఉన్నామని, బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎంపీ అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మంజూరు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఎంపీ సూచించారు. నిధుల ప్రమేయం ఉన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి అంచనాల నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని ఎంపీ అధికారులకు సూచించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఇలాంటి సమస్య ఉన్న తమ కార్యాలయంలో సంప్రదించాలని, తాను లేని సమయంలో కూడా అర్జీలు కార్యాలయంలో అందజేయాలని ఎంపీ మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ తనతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, అభివృద్ధిపై చర్చిస్తుంటారని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో కలిసి కైకలూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కలిసి పనిచేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్య కొలికి వస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా కొల్లేరు వాసులు పట్ల సానుకూలంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. కొల్లేరు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఓర్వలేకనే ప్రతిపక్ష వైఎస్ఆర్ సీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఏడాది కాలంలో రహదారుల అభివృద్ధికి నోచుకున్నాయని, మిగిలిన రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టేందుకు కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు.



# యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ జీవితం స్ఫూర్తిదాయకం



**చల్లపల్లి, ఆకాంక్ష :** జమీందారీ వంశంలో పుట్టి ఆయన సంపద,అధికారాన్ని సమాజ సేవకు,అభివృద్ధికి వినియోగించిన యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు.చల్లపల్లి రాజా వంశస్థులు,మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ ఇటీవల మరణించగా ఎస్ ఆర్ వైఎస్పి కళాశాలలో ఉన్న ఆయన చిత్రపటానికి సురేష్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జమీందారీ వ్యవస్థలోనే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత చల్లపల్లి రాజా వంశస్థులకు చెందుతుందన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజ ఉద్ధరణ జరుగుతుందని భావించి వారు స్థాపించిన విద్యాసంస్థల ద్వారా అనేక మంది పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకినీడు ప్రసాద్ నిబద్ధతతో కృషి చేశారన్నారు.వారు స్థాపించిన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగా కాకుండా సాంస్కృతిక, సామాజిక కేంద్రాలుగా కొనసాగుతున్నాయన్నారు. సమాజ సేవలో, విద్యాభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించేలా విద్యాసంస్థలను, సాంస్కృతిక కట్టడాలను కాపాడుకోవాలని సురేష్ బాబు ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మట్టా రాజు,గుర్విందపల్లి కోటేశ్వరరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు రోడ్డుపైన నిలువ ఉండకుండా అప్రమత్తంగా ఉన్న విఎంసి సిబ్బంది



**విజయవాడ, ఆకాంక్ష :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసిన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.చీఫ్ ఇంజనీర్, పర్యవేక్షణ ఇంజనీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఫోన్లో మాట్లాడి వర్షం పడినప్పుడు ఎక్కడైతే రోడ్డుపైన నీటి నిల్వలు నిలుస్తాయో అక్కడ వెంటనే నిలవకుండా "మొన్సూన్ యాక్షన్ ప్లాన్" లో భాగంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం అధికారులు రోడ్డుపైన నిల్వ ఉండే ప్రదేశాలకు వాహనాలను పంపించి వెంటనే రోడ్డుపైన నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ఫీల్డ్ సిబ్బందిని పంపించి నీళ్ళు నిల్వ ఉన్న ప్రదేశాలలో ప్రణాళిక బద్ధంగా వారు కేటాయించిన వాహనాలు అక్కడ చేరేటట్టు చూసుకొని అక్కడ ఉన్న నీటి నిల్వలను వెంటనే తొలగించారు. బుధవారం ఉదయం కూడా వర్షం పడుతున్నప్పటికీ కమిషనర్ అధికారులతో వైర్లెస్ సెట్ లో మాట్లాడి అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.

# 21వ రోజుకు యోగా తరగతులు.....



**మచిలీపట్నం, ఆకాంక్ష :**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా కృష్ణా విశ్వవిద్యాలయం లో యోగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉపకులపతి ఆచార్య కె రాంజీ నేతృత్వంలో యోగా గురూజీ శ్రీనివాస్ ఆన్లైన్ లో యోగా తరగతులు 21 వ రోజుకు చేరుకున్నాయి. యోగా మాసోత్సవాలు లలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం తో పాటు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు పై ప్రత్యేక తరగతులు చేపట్టారు. ఈ నెల 21 వ తేదీ వరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు ఆన్లైన్ యోగా తరగతులు ఉంటాయని బయోటెక్నాలజీ విభాగం సహాయ ఆచార్యులు, యోగ శిక్షకురాలు డా. ఎల్ సుశీల తెలిపారు.

# ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. వెంకటేశ్వరరావు ని అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు




**మచిలీపట్నం, ఆకాంక్ష :** బుధవారం నిర్వహించిన కృష్ణా జిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుండో బకాయిలో ఉన్న 1927 చలానాలను వసూలు చేయడం ద్వారా సుమారు రూ. 32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు చెల్లింపును సాధించిన ప్రతిభకు గుర్తింపుగా, బందరు ట్రాఫిక్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. వేంకటేశ్వర రావు కి ఎస్పీ నగదు బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లెపండుగ కార్యక్రమం: ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఆకాంక్ష :** నందిగామ నియోజకవర్గంలో నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డును ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం నాడు నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవల మహర్షి జయంతి సందర్భంగా వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించిన దేవంగా యూత్

**పెడన, ఆకాంక్ష :** దేవాంగ కుల మూలపురుషుడు శ్రీ దేవల మహర్షి జయంతిని పెడన దేవాంగ యూత్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన పట్నంలోని 12 వార్డుకి చెందిన మెట్ల లక్ష్మి అనే వృద్ధురాలికి.2 వ వార్డులోని గుడి వీధికి చెందిన కుర్మా వెంకటేశ్వరరావు దంపతులకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,పండ్లు ,రొక్కం 4500/- రూపాయలను దేవాంగ యూత్ అందించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ ,( రాష్ట్ర దేవాంగ యువజన ఉపాధ్యక్షులు )పుచ్చల సుబ్రహ్మణ్యం( రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉప కోశాధికారి ) పింజల రవీంద్ర ,కారుపర్తి రాము, కటకం సుబ్బారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు నగర అభివృద్ధి సంస్థ ద చైర్మన్ శివ ప్రసాద్ ను అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు, ఆకాంక్ష :** ఏలూరు నగర అభివృద్ధి సంస్థ (ఈ.యు.డి.ఏ) చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పెద్దిబోయిన శివప్రసాద్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. ఏలూరు ఈ.యు.డి.ఏ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ ను ఎంపీ మహేష్ కుమార్ బుధవారం కలిశారు. చైర్మన్ శివ ప్రసాద్ కు ఎంపీ మహేష్ కుమార్ పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఏలూరు నగర అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ సూచించారు. ఏలూరు నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే విషయంలో తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన శివప్రసాద్ కు అధిష్టానం చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించి సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. అనంతరం ఈ.యు.డి.ఏ చైర్మన్ శివప్రసాద్, అధికారులు ఎంపీ పుట్టా మహేష్ కు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

# పెడనలో బాలయ్య జన్మదినోత్సవ వేడుకలు



**పెడన, ఆకాంక్ష :** హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి పెడన పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంకు సంబంధించి క్లస్టర్ స్థాయిలో సమావేశాలను నిర్వహించండి



**చిత్తూరు, ఆకాంక్ష జూన్ 10:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా రాయితీతో సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవడం పై మరింత అవగాహన కల్పించడంలో భాగంగా క్లస్టర్ స్థాయిలో సమావేశాలను నిర్వహించి విరివిగా సోలార్ మేళా పేరుతో అవగాహనా సదస్సుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో ఎస్ఈ, నెడ్ క్యాప్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు సంబంధించి ట్రాన్స్ కో, నెడ్ క్యాప్, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, బ్యాంకర్ లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచడానికి సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ తో ఇంటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్ ను తిరిగి గ్రిడ్ కు అమ్ముకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చునని, ఈ విషయం పై అవగాహన పెంచడంలో భాగంగా క్లస్టర్ స్థాయిలో విరివిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ మొదట మొత్తం నగదును చెల్లించి తరువాత ప్రభుత్వం రాయితీ పొందే అంశం పై వినియోగదారులకు ఆసక్తి తగ్గుతున్నదని, ఇందుకు గానూ బ్యాంకులలో ఋణ సదుపాయం ద్వారా నెలవారీ వాయిదాలలో చెల్లింపులు చేసేలా బ్యాంకర్లు ఋణాల మంజూరుకు చొరవ చూపాలన్నారు. ప్రధానంగా ఎస్ సి, ఎస్ టి లకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ఇతర రాయితీ వివరాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసేందుకు మండల, గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి కమిటీలో డిఆర్డిఏ ఏపిఓ లు, ట్రాన్స్ కో ఏ ఈ లు, బ్యాంకర్లు ఒక కమిటీ గా ఏర్పాటు కావాలని అలాగే గ్రామ స్థాయిలో కూడా సచివాలయ సిబ్బంది డిఆర్డిఏ, మెప్మా వారి సిబ్బంది తో సంబంధిత బ్యాంకుల అధికారులతో కమిటీలు ఏర్పాటు అయి సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు వ్యక్తిగతంగా కమిటీ మాట్లాడి వారికి అవసరమైన ఋణ సహాయం నిమిత్తం సంఘాల లోని మహిళలకు స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ ల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టడంలో భాగంగా కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన పెంచడం లో నిమగ్నం కావాలన్నారు. ట్రాన్స్ కో అధికారులు మొదట వారు వ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం, తద్వారా వారి సహోద్యోగులతో పాటు వారు నివాసం చుట్టు పక్కల వారు కూడా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ఆసక్తి చూపేలా దీని లాభాలను వివరించాలన్నారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ట్రాన్స్ కో, నెడ్ క్యాప్ ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయడం ద్వారా సూర్య ఘర్ పథకానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయగలరని, ఆ దిశగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎస్ ఈ ఇస్మాయిల్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ రయాజ్, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, ఎల్ డి ఎం హరీష్, వివిధ బ్యాంకు శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత గల బియ్యాన్ని ఈ జూన్ మాసం నుండి సరఫరా చేయాలి:సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం, ఆకాంక్ష** జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు 9,647 సంచుల సూపర్ ఫైన్ నాణ్యత గల బియ్యాన్ని సరఫరా చేశామని, విద్యార్థులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని చిలకలపూడి శ్రీ పాండురంగ స్వామి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సంయుక్త కలెక్టర్ సూపర్ ఫైన్ నాణ్యత గల 25 కిలోల సంచుల బియ్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో సూపర్ ఫైన్ రకం నాణ్యత గల బియ్యాన్ని ఈ జూన్ మాసం నుండి సరఫరా చేయాలని ఆదేశించిందన్నారు.ఆ ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 6,855 సంచుల బియ్యం, సంక్షేమ వసతి గృహాలకు 2,792 సంచుల బియ్యం ఇప్పటికే చేరవేశామన్నారు. ప్రతి సంచి పైన క్యూఆర్ కోడ్ తో పాటు సంబంధిత రైతు పేరు, పిపిసి కేంద్రము, బియ్యం రకము, రైస్ మిల్లు, స్టోరేజ్ గోదాము, ధ్రువీకరించిన సాంకేతిక వ్యక్తి పేరు, మొదటి ప్యాకింగ్ ఏజెన్సీ పేరు తదితర వివరాలు ముద్రించబడి ఉంటాయన్నారు. ఇందులో ఏమాత్రం అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ అయ్యేందుకు పారదర్శకంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సన్న బియ్యం సంబంధిత పాఠశాలలు, వసతి గృహాలు వద్దకే మొబైల్ యాప్ ద్వారా సంబంధిత ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, అధికృత ప్రతినిధులకు నేరుగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి వెంకటేశ్వరరావు, ఎంఈఓ గురు ప్రకాష్ తదితర తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నను కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

## గోడౌన్స్,స్టోరేజ్,హమాలీలు,ఏజెన్సీలు,టోకెన్ సిస్టం పై మార్గదర్శకాలపై సమావేశం

- 13న నల్లబర్లీ కొనుగోలుపై సెక్రటేరియట్ వేదిక సమీక్ష
- హాజరుకానున్న మంత్రి అచ్చెన్న, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్,అగ్రికల్చర్, మార్కెటింగ్ అధికారులు
- విధి విధానాలను ఖరారు చేయనున్న అధికారులు
- 17న పర్చూరుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న రాక
- బర్లీ కొనుగోలును అధికారికంగా ప్రారంభించనున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి
- తొలిసారి మార్క్ ఫైడ్ ద్వారా బర్లీ కొనుగోలు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



**మార్టూరు, ఆకాంక్ష :** నల్లబర్లీ పొగాకు అధికారిక కొనుగోలుపై వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పొగాకు కొనుగోలు సమస్య తీవ్రంగా ఉండడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతాంగ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు విస్తృత ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ అయ్యారు. పొగాకు కొనుగోలుకు సంబంధించి ఈనెల 13న సెక్రటేరియట్ వేదికగా బర్లీ పొగాకు కొనుగోలు మార్గదర్శకాలపై కీలక సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. 17వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్చూరు వ్యవసాయ మార్కెట్లో బర్లీ కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు.



### 13న విధివిధానాలపై సమీక్ష....

పొగాకు కొనుగోలు సంబంధించి విధివిధానాలపై 13 న సెక్రటేరియట్ వేదికగా కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన నున్నారు. ఈ సమావేశంలో తొలిసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ప్రధానంగా గోడౌన్ సామర్థ్యం, నిల్వ ప్రక్రియ, హమాలీల నియామకం, ఏజెన్సీలు, ఆన్లైన్ టోకెన్ విధానం, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు విధి విధానాలపై ఈ సమావేశంలో ఖరారు చేయనున్నారు.

### 17 నుంచి నిరంతర కొనుగోలు....

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం బర్లీ కొనుగోలుకు కీలక నిర్ణయం తీసుకుంది. 17వ తేదీ ఉదయం 9 గంటలకు పర్చూరు మార్కెట్ యార్డు వేదికగా మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యే ఏలూరి కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. దీంతోపాటు మార్టూరు ఇంకొల్లు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో చివరి రైతు పొగాకు నిల్వ కొనుగోలు చేసేలా పటిష్ట ప్రణాళికతో నిరంతరం కొనుగోలు చేయనున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక నూతన చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



# సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**కర్నూలు, ఆకాంక్ష జూన్ 10 :** దరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని,



గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దా కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర - 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు
- ప్రభుత్వ నిబంధనల మేరకే మట్టి తవ్వకాలకు అనుమతులు
- మట్టి అక్రమాల ఆరోపణలపై ఆధారాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం




**గన్నవరం,ఆకాంక్ష :** గన్నవరం నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఉదయం గన్నవరం మండల పరిధిలో పర్యటించారు. గన్నవరం మండలం, సావారగూడెం గ్రామంలో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 96 లక్షల వ్యయంతో అల్లాపురం గ్రామం నుండి పాలిటెక్నిక్ కాలేజ్ మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు మరియు దావాజీ గూడెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఎన్.టీ.టి.ఎఫ్ కాలేజీ రోడ్డు లకు ఈరోజు ఉదయం స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడ లకు అదనంగా మరో రెండు పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామల ప్రజల కోరిక మేరకు మాత్రమే చెరువు పూడిక తీత పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజల అవసరాల కోసమే మట్టిని వినియోగించుకోవాలని షరతులు విధించినట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి అని, చెరువుల పూడిక తీత ద్వారా వచ్చిన మట్టి ఆ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. చెరువుల్లో తవ్వకాలు నిర్వహించేవారు ఒక మీటరు కంటే ఎక్కువ లోతు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని, లారీల ద్వారా మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మట్టి మీద వ్యాపారం చేసేందుకు తాను రాజకీయాల్లోకి రాలేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సర్వతోముకాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మట్టి అక్రమ త్రవ్వకాల ఆరోపణలపై స్పందిస్తూ ఆధారాలు ఉంటే సమర్పించాలని తప్పకుండా కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, దొంతు చిన్నా, గూడపాటి తులసీమోహన్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, కాసర్నేని రంగబాబు, బిజెపి నాయకులు కుమారస్వామి, కానూరు శేష మాధవి మరియు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా



**పెనమలూరు,ఆకాంక్ష :** రేపు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన సందర్భంగా ఈ నెల 12వ తేదిన పెనమలూరు మండలం, పోరంకి గ్రామంలోని మురళీ రిసార్ట్స్ లో అందుకు సంబంధించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమమును నిర్వహిస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ప్లానింగ్ ఫైనాన్స్ సెక్రటరీ అనంత శంకర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, నాగలక్ష్మీ, జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, భార్గవ్ తేజ్, కృష్ణా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సాధారణ పరిపాలన శాఖ ప్రోటోకాల్ అధికారి మోహన్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులతో పాటు అన్ని నియోజకవర్గాల పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. ముఖ్యమంత్రి రాకపోకలు, భద్రతకు ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర విఐపిలు, అధికారులకు భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి నుంచి వేదిక ఆవరణ వరకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్లు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వర్తించవలసిన బాధ్యతలపై శాఖల వారీగా సమీక్షించారు. అధికారులందరూ వారికి అప్పగించిన పనులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారి యేసురత్నం, డిఎస్ఓ వి పార్వతి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డ్వామా, డీఆర్డిఏ పీడీలు శివ ప్రసాద్ యాదవ్, హరిహరనాథ్, డీటీడబ్ల్యుఓ ఫణి ధూర్జటి తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్స్ లో అతి త్వరలో ఏఐ వైద్య సేవలు

**తిరుపతి, జూన్ 11 (ఆకాంక్ష ) :** తిరుపతిలో టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడికల్ యూనివర్శిటీ పరిధిలో అతి త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వైద్య సేవలను అందుబాటులోకి తెస్తామని టీటీడీ చైర్మన్ కమ్ మెడికల్ యూనివర్శిటీ చాన్సలర్ బొల్లినేని రాజగోపాల్ (బిఆర్) నాయుడు చెప్పారు. స్విమ్స్ 13వ స్నాతకోత్సవాన్ని బుధవారం టి.టి.డి.కి చెందిన మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హెూదాలో టీటీడీ చైర్మన్ నాయుడు అధ్యక్షత వహించగా..... ముఖ్య అతిథులుగా మధురై ఎయిమ్స్ నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సి.ఇ.ఓ. డాక్టర్ హనుమంతరావు, తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణ అధికారి(ఈఓ) జె.శ్యామల రావు, టీటీడీ పాలకమండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, ఎన్.సదాశివరావు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకడమిక్ (గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి) డాక్టర్ జి.రఘునందన్, స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్.బిట్లా, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సర్జికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ హెచ్.నరేంద్ర, అనస్థీషియా డాక్టర్ జానకి సుభద్ర సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఛాన్సలర్ ఆఫ్ స్విమ్స్ యూనివర్శిటీ బి.ఆర్.నాయుడు పట్టాలను అందుకున్న విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ.. 1993 సంవత్సరం లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు దివ్య సంకల్పంతో మొదలైన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 30 ఏళ్లలో మహావృక్షమై రాయలసీమ ప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఇప్పుడు రోజుకు 1500 మంది ఓపిడి విభాగానికి హాజరవుతున్నారని, 750 మంది ఇన్ పేషంట్స్ చికిత్సలు పొందుతున్నారన్నారు. అలాగే రోజుకు 30నుంచి 50 ఆపరేషన్లు ఇక్కడ జరుగుతున్నాయని, పబ్లిక్ రంగంలోనే మొత్తం భారతదేశంలో 2వ మహిళా వైద్య కళాశాలగా శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ఏర్పడి సాలీనా 175 మంది మహిళా వైద్యులను తయారు చేస్తున్నదన్నారు. స్విమ్స్ కు టీటీడీ నుంచి సాలీనా రూ.60 కోట్లు రెవిన్యూ గ్రాంటు అందిస్తుండగా... ప్రాణదాన ట్రస్టు క్రింద మరో 24 కోట్లు ఇస్తున్నామన్నారు. వైద్య పరిశోధనల కోసం శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకం క్రింద నిధులు ఇవ్వబడుతున్నాయన్నారు. 2005 మంది విద్యార్థులకు ఉచిత భోజనం (సాలీనా రూ.5 కోట్లుతో) ఏర్పాటు చేశామని చెప్పారు. రూ.600 కోట్లతో కొత్త కట్టడాలు నిర్మితమతున్నాయని అందులో క్యాన్సర్ బ్లాక్, కార్డియో న్యూరో బ్లాక్, స్పెషాలిటీ బ్లాక్, సెంట్రల్ కిచెన్, సెంట్రల్ గోడౌన్, స్టాఫ్ క్వార్టర్స్, రోగుల కుటుంబీకులకు- చౌల్ట్రీ అందుబాటులోకి రానున్నాయన్నారు. స్విమ్స్ సర్వతోముఖాభివృద్ధికి మాజీ ఐ.ఏ.ఎస్. అధికారి ఐ.వి. సుబ్బారావు కమిటీ సూచనల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదంతో అదనంగా రూ.71కోట్ల నిధులు ఇస్తామన్నారు. ఎప్పటి కపుడు అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుని మానవత్వంతో సమాజానికి వైద్యసేవలు అందించాలని సూచించారు. టీటీడీ ఈఓ మాట్లాడుతూలి...1986లో ఏర్పాటైన శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ రాయలసీమకు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదించిన వరమని, ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో దినదినాభివృద్ధి చెంది ఈ రోజు 13వ స్నాతకోత్సవాన్ని జరుపుకుంటుండడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా స్విమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, పీఆర్వో అధికారి రాజశేఖర్, సిబ్బంది అమర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సుందర్, గణేష్, వైద్య విద్యార్థులు, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయం



**తనకల్లు, ఆకాంక్ష :** రైతుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తనకల్లు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఖరీఫ్ -2025 సీజన్‌కు సంబంధించి బుధవారం ఉదయం మండల కేంద్రంలోని సచివాలయం 2 రైతుసేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన బస్తాల పంపిణీ చేపట్టారు. ఒక్కో 30 కేజీల విత్తన బస్తా ధర రూ.2790/- కాగా, ప్రభుత్వం 40%రాయితీగా ఇవ్వడంతో రైతులు కేవలం రూ.1674/- మాత్రమే చెల్లించి పొందే వీలుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బూత్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, వార్డ్ మెంబర్ దామోదర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ కాయల పంపిణీలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**తనకల్లు, ఆకాంక్ష :** తనకల్లు మండలం పరిదిలోని బాలసముద్రం గ్రామం పంచాయతీ నందు అగ్రికల్ ఆఫీస్ లో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు తెదేపా నాయకులు వేరుసేనగా కాయలు పంపిణీ చేశారు రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో లో వేరుచెనక కాయలు పంపిణీ చేసినందుకు ప్రతి ఒక రైతు కళ్ళలో ఆనందం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సర్పంచ్ బుగిడ్ చంద్ హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ జిల్లా వాల్మీకి అశోక అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రీతి, గణేష్,బాలునేని రవి, రామకృష్ణారెడ్డి, గోవింద్,రామ్, నరసింహులు, గంగాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభివృద్ధి పథకాలు



**విజయవాడ,ఆకాంక్ష:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, 11 జూన్ 2025న రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని మూడు నియోజకవర్గాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సెంట్రల్, పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో రూ. 1,184 లక్షలకుపైగా విలువగల మొత్తం 33 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో భాను నగర్, మధురానగర్, దేవినగర్, వినాయకనగర్, గుణదల వంటి ప్రాంతాల్లో కొత్త నీటి సరఫరా పైపులు, పేవర్ రోడ్లు, హాట్‌మిక్స్ రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ఎంప్లాయిస్ లేఅవుట్ ప్రాంతాల్లో రబ్బిష్ రోడ్లు నిర్మాణాలు . సుమారు రూ. 836 లక్షల విలువైన ఈ పనులు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచే దిశగా అనేక మార్గాల్లో ప్రయోజనాలు కలిగించనున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా మహేశ్వరావు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సుమారు 73 లక్షల 52వ డివిజన్ ప్రాంతంలో పాత పైపుల మార్పులు, కొత్త %ఎణూజు% మరియు %+×% వాటర్ పైపులైన్లు, 43వ డివిజన్‌లో %ఎదీ% కాలనీలో కళ్యాణ మండపం సమీపంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టబడ్డాయి. ఈ పనులకు మూడున్నర కోట్ల రూపాయల ఖర్చు మంజూరు అయ్యాయి. తూర్పు నియోజకవర్గంలో శ్రీ గద్దె రామ్మోహన్ గారు శంకుస్థాపనలు జరిపిన పనుల్లో కృష్ణలంక, శ్రీనివాస నగర్, భరతీనగర్ వంటి ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, పార్కు ప్రాంతాల అభివృద్ధి, బిల్డింగ్ నిర్మాణం మొదలైనవి ఉన్నాయి. ఈ పనుల కోసం మొత్తం రూ. 248 లక్షల వ్యయం అంచనా వేశారు.

*పౌర సంబదాల అధిఖారి*

*విజయవాడ నగరపాలక సంస్థ*

# స్వర్ణ కవచంలో మెరిసిన మలయప్పస్వామి

**తిరుపతి, జూన్ 11 (ఆకాంక్ష ):** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయ దేవేరులతో కలిసి శ్రీమలయప్ప స్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్ప స్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేద పారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హెూమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్ర దీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు



**మచిలీపట్నం, ఆకాంక్ష :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని పిన్నమనేని టీచర్స్ గిల్డ్ భవనంలో జిల్లా స్థాయి యోగా పోటీలు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జూనియర్ల విభాగంలో యోగా బృందం ప్రదర్శన, యోగ గీతాలు, స్కిట్, రోల్ ప్లే, చిత్రలేఖనం, సమ్మిళిత వయోబృందం యోగ ప్రదర్శనల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర జిల్లా సమన్వయకర్త డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా ఆయుష్ అధికారి, డాక్టర్ జావేద్ ఖాన్, ఆయుష్ అధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి న్యాయ నిర్ణేతలు జి కృష్ణ, డాక్టర్ ఉషారాణి, రాగ లత, గాయత్రీ, ప్రెసిస్ యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది



**శేరిలింగంపల్లి,ఆకాంక్ష :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశంతో బీసీ కమిషన్ పిలుపుమేరకు తెలంగాణలో బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాల బాధితులమైన శెట్టిబలిజ సామాజిక వర్గం సభ్యులు వారి యొక్క గోడు బిసి కమిషన్కు వినిపించుటకు %ఖీజూూ, ఖూబౌూ, ˉఖీజూూ% రక్షణ సమితి ఆధ్వర్యంలో వివిధ ఏరియా సంఘాల సారధ్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముల్లపూడి రోడ్డులో గల భవ్యాస్ తులసి వనం నుండి అధిక సంఖ్యలో బీసీ కమిషన్ ఆఫీస్ కు వెళ్లే ర్యాలీ ని కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరిరావు తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన %ఖూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా శెట్టి బలిజ కులస్తులు మాట్లాడుతూ మేము తొలగించిన 26o1 కులాలకు చెందిన వారము గత 11 ఏళ్లగా మమ్మల్ని పట్టించుకున్న నా దుడే కరువైన తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. తొలగించిన కులాల వారు తమ వద్దకు వచ్చి ఎదురు అవుతుంది ఇబ్బందులు ఇక్కట్లను తెలియజేయాల్సిందిగా కోరుతుంది. సదరు బీసీ కమిషన్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శెట్టిబలిజ కులస్తులము తరలి వెళు న్నాము అని అధిక సంఖ్యలో వెళ్లడానికి వివిధ ఏరియా సంఘాలు తరలి వెళుతున్నాం అని శెట్టిబలిజ కులస్తులు తెలియచేసారు. ఈ సందర్భంగా %ఖూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులలాను సమానంగా చూస్తారు అని, తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తారని %ఖూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ కులస్తులు నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష:** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396/– ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా %ఖూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా %ఖూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 81 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని %ఖూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని %ఖూజ% చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని %ఖూజ% చైర్మన్ గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తప్పిపోయిన బాలుడు సేఫ్

**పులివెందుల జూన్ 11 (ఆకాంక్ష ):** పులివెందులలోని మారుతీ హాల్ సమీపంలో తిరుగుతూ కనిపించిన ఒక చిన్నారిని స్థానికులు గుర్తించారు. చిన్నారి పేరు, చిరునామా చెప్పలేకపోవడంతో బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసు స్టేషన్కు వచ్చి చిన్నారిని తీసుకెళ్లారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

### ప్రతిష్టాత్మక పీ 4 కార్యక్రమం అమలుకు పటిష్ట సమన్వయం అవసరం
### ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించండి
### చిన్న రైతులను పేదరికం నుంచి బయటపడేలా ఉద్యాన పంటలు తోడ్పాటు
### మునగాకు డిమాండ్ కారణంగా పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలి

**విజయవాడ, ఆకాంక్ష :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన పీ4 కార్యక్రమం అమలుకు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎంపీడీవోలను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలతో పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ భాగస్వామ్యం) విధానం అమల్లో ప్రగతితో పాటు జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పథకం అనుసంధానంతో చేపడుతున్న పనుల్లో పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు–మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల అమలుకు అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025–26కు గాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 27.99 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని.. గ్రామం, మండలాల



వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామికులకు లభించేలా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పంట కుంటలు, ఉద్యాన పంటల సాగుపైనా సమీక్షించి, లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

#### ఉద్యాన పంటల దిశగా రైతులను ప్రోత్సహించండి.....

2025–26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందన్నారు. మునగాకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో పంట సాగుకు కూడా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

#### కంపోస్టు పిట్లతో బహుళ ప్రయోజనాలు.....

పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల (కంపోస్టు పిట్) నిర్మాణ పనుల ప్రారంభానికి ఈ నెలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత మంజూరైన 16 వేల గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కంపోస్టు పిట్లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును మిద్దె తోటలకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము పాల్గొన్నారు.

# యోగాంధ్ర వాటర్ క్రాఫ్ట్ లో 300 మంది జిల్లా ఎన్ఎస్ఎస్ ఎన్సిసి వాలంటీర్లు

**విజయవాడ, ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 నందు జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 300 మంది ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి వాలంటీర్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వారు నిర్వహిస్తున్న వాటర్ క్రాఫ్ట్ నందు 300 మంది ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి వాలంటీర్లు యోగ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. విజయవాడలోని బి ఆర్ టి ఎస్ రోడ్డు నందు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగా ఆంధ్ర కార్యక్రమంలో ఈరోజు వాటర్ క్రాఫ్ట్ లో ప్రత్యేకంగా యోగాను నిర్వహించారు. ఇది వరల్డ్ రికార్డు లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్–ఎస్ మరియు ఎన్సిసి వాలంటీర్లు పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వాలంటీర్లు తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్సిసి క్యాడేట్లు లకు అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ గారికి ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎస్ఆర్ఆర్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, పిబి సిద్ధార్థ కళాశాల, నలంద కళాశాల, కేబీఎన్ కళాశాల, ఆంధ్రా లయోలా కళాశాల మరియు ఫార్మసీ



కళాశాలలకు చెందిన ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్, ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ డాక్టర్ డి యుగంధర్ నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ శ్రీమతి శ్రీదేవి మరియు నలంద కళాశాలకు చెందిన ఎన్సిసి ఆఫీసర్ సుధాకర్ పాల్గొన్నారు.

# దేశ సౌభాగ్యానికి ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, ఆకాంక్ష :** వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లాలో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీ కారం చుట్టే ఎంతో ముఖ్యమైన " ఏరువాక పౌర్ణమి" పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలము జూపూడి గ్రామములో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా జరపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు చేతుల మీదుగా 80% రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.యమ్.ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్, కాకి దేవమాత,జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి.యమ్. సుబానీ, డిస్ట్రక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారిణి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు.....

- వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం
- రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి BHEL చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు RCC బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ.



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి %దీఎజూా% చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న %=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను,%=జజ% బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, %ాచీణ్గా% విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన %ూాాజ% చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా %ూాాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ %ాచీణ్గా% ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా తార నగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి %దీఎజూా% చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు నాల విస్తరణ పనులు మరియు %=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు, %=జజ% బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది ,నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒక్కప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని, ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులుప్రారంభించాలని,అధికారులకు %ూాాజ% చైర్మన్ గాంధీ తెలియచేశారు.నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని , నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడలని , వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని %ూాాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు.నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది.ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని, నాల విస్తరణ మరియు ,%=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, పనులు పూర్తిచేయాలని అధికారులకు %ూాాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు.పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని,యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని, పనుల లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు %ూాాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు.నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని %ూాాజ% చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో %ాచీణ్గా% అధికారులు %ూాజు% నిఖిల , యుగేందర్, పవన్ మరియుటౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్, %ూూా% జిషన్, %ూూా% సంతోష్ మరియు నాయకులు ,కార్యకర్తలు తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, ఆకాంక్ష :** జిల్లాలోని అన్ని నదుల్లో వచ్చే అక్టోబర్ 15వ తేదీ వరకు ఎక్కడ కూడా ఇసుక తవ్వకాలుగాని, అక్రమంగా ఇసుక రవాణా గాని జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల కాలంలో నదుల నుంచి ఇసుక తవ్వకాలను జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించిందన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల ఒకటో తేదీ నుండి వచ్చే అక్టోబర్ నెల15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని నదుల్లో ఎక్కడ కూడా ఇసుక తవ్వకాలు జరగకుండా ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి) తయారు చేయాలన్నారు. జిల్లాలో అక్రమంగా ఇసుక తవ్వకాలు గాని రవాణా గాని జరగరాదని, ఇందులో ఏమాత్రం రాజీ పడరాదని స్పష్టం చేశారు. అన్ని నదుల వద్ద రాత్రిపూట గట్టిగా నిఘా ఉంచి పోలీసు గస్తీలు సజావుగా జరగాలని ఆదేశించారు.ఇసుక స్టాక్ యార్డుల వద్ద ఉంచిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు.అన్ని నదులకు చేరుకునే రహదారి మార్గంలో కందకాలను తవ్వించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రతి నది వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పాయింట్ లాగు పుస్తకము ఉంచి తనిఖీ చేసే పోలీసు, తహసిల్దారు విదిగా సంతకం చేయాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిని జిల్లా కమిటీకి అందజేయాలన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తరచు తనిఖీలు చేపట్టాలన్నారు. 24/7 నిరంతరం పనిచేసేలా షిఫ్ట్ డ్యూటీలు షిఫ్టుల పద్ధతిలో సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.కృష్ణానది పరివాహ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఇసుక అక్రమంగా తవ్వకాలు జరపడం గాని, రవాణా చేయడం గాని చేయరాదని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం జిల్లా పంచాయతీ అధికారితో సమన్వయం చేసుకొని గ్రామాల్లో ముందుగా ప్రజలందరికీ తెలిసే విధంగా దండోరా వేయించాలన్నారు. గ్రామసభల తీర్మానాల ప్రతిని సంతకాలతో సహా విధిగా జిల్లా కమిటీకి అందజేయాలన్నారు. ఆ విధంగా నిర్వహించిన గ్రామసభల ఫోటోలను తేదీ సమయము ప్రదేశంతో సహా వివరాలను ఆర్డీవో సంబంధిత ఆర్డిఓ అందజేయాలన్నారు.జిల్లాలోని 7 స్టాక్ పాయింట్లు శ్రీకాకుళం ,నార్త్ వల్లూరు, రొయ్యూరు, మద్దూరు, చోడవరం, పటమట లంక, రొయ్యూరు సెమీ మేకనైజ్డ్ స్టాక్ యార్డులలో ప్రస్తుతం 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అందుకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుక నిల్వల వివరాలను విధిగా ఒక పలకముపై తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపిన, వాహనాల్లో అక్రమంగా ఇసుకను తరలించిన ఆ వాహనాలను స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.గుర్తించిన 7 స్టాక్ యార్డులలో నుంచి మాత్రమే ఆఫ్లైన్లో గాని ఆన్లైన్లో కానీ ఇసుకను ఎవరైనా తీసుకోవాలని స్పష్టం చేశారు. రవాణా చేస్తున్న ఇసుక సక్రమమైనదా కాదా అని రసీదులు పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, గనుల శాఖ డిడి శ్రీనివాసకుమార్, భూగర్భ జల శాఖ డిడి విజయవర్ధన్ రావు ,వాణిజ్య శాఖ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ రవికిరణ్, గనుల శాఖ ఏజి కొండారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు ,ఆర్డీవో శ్రీనివాస్ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియా నిర్మూలన

**పులివెందుల జూన్ 11 (ఆకాంక్ష ):** ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మల్లెల గ్రామంలో బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం చెత్తాచెదారం లేకుండా చేయడం, నీటి నిల్వలు లేకుండా డ్రైడే ఫ్రైడే పాటించడం, దోమతెరలు వాడటం రాత్రిపూట వేపాకు పొగ పెట్టడం వంటివి చేయాలన్నారు. మలేరియా వ్యాధి నుండి రక్షించుకోవడం మన కర్తవ్యం అన్నారు. మలేరియా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సోమేశ్వరి అసిస్టెంట్ సతీష్ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి, జూన్ 11 (ఆకాంక్ష ):** తిరుపతి పద్మావతినగర్ లో నూతనంగా నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి ఆత్మీయ సన్మానం



**తిరుపతి, జూన్ 11 (ఆకాంక్ష ):** తిరుపతి పర్యటనకు బుధవారం విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కేబీఆర్ ఫంక్షన్ హాలులో బీజేపీ నేతలు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి శాలువలతో, పూల మాలలతో సత్కరించి బిజెపి పాటిష్టతకు చేపడుతున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిపల్లి భానుప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, నేతలు నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి, కోలా ఆనంద్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు గృహఉకరణాల పంపిణీ



**పులివెందుల జూన్ 11 (ఆకాంక్ష ):** పులివెందుల పట్టణ పరిధిలోని వికలాంగుల కమ్యూనిటీ భవనములో బుధవారం సుమారు 30 మంది దివ్యాంగులకు గృహ ఉపకరణాలను పంపిణీ చేశారు. వైయస్ పురుషోత్తమ రెడ్డి కుమారుడు వైయస్ మైకేల్ సత్యానంద రెడ్డి జ్ఞాపకార్థం ఈ వస్తువులను అందజేశారు. మైఖేల్ మరణించినప్పటికీ ఆయన మధుర జ్ఞాపకాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని విశ్రాంతి చీఫ్ ఇంజనీర్ ఫిలిం ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ డాక్టర్ రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# యస్సి కాలనిలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని మునిసిపల్ డి ఈ సురేంద్ర కు వినతిపత్రం



**కడప జిల్లా/జమ్మలమడుగు ఆకాంక్ష జూన్ 10** జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనీ చివరి సందులో డ్రైనేజీ కాలువ నిర్మించాలని మునిసిపల్ డి ఈ సురేంద్ర కు మాజీ బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారి దుర్గంధం వెదజల్లుతుండడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారని యస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నుండి నిధులు కేటాయించి తక్షణమే డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించిన డి ఈ సురేంద్ర తన సిబ్బందితో కాలువ నిర్మాణం కోసం కొలతలు వేసి త్వరతగతిన కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయమని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నీలావతి,జడ అరుణ కుమారి,భాస్కర్ ఓబుళమ్మ,కారపాకుల రాజశేఖర్, మేకల ఓబన్న, మోషే తదితరులు పాల్గొన్నారు